## నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

### ప్రార్థన!

**ఎయిర్ హోస్టెస్:** ప్రయాణికులు దయచేసి వినండి. మీలో ఎవరికైనా దేవుని ప్రార్థించడము వచ్చా?

**ప్రయాణికుడు:** నాకు వచ్చు.

**ఎయిర్ హోస్టెస్:** మంచిది. అయితే మీరు ప్రార్థన మొదలుపెట్టండి. మిగిలినవారందరూ నాతోవచ్చి, తలో ప్యారాషూట్ తీసుకోండి. మనకి ఒకేఒక్క ప్యారాషూట్ తక్కువయ్యింది.

**ప్రయాణికుడు:** ???☹

### తెలివి ... అతి తెలివి ... అత్యంత తెలివి!

ఒకప్పుడు ఒక ఊరిలో నలుగురు స్నేహితులుండేవారు. వారు ఒకసారి ఒక ప్రమాణం చేసికొన్నారు. దాని ప్రకారము వారిలో ఏ ఒక్కరైనా చనిపోతే, వారి శవాన్ని భద్రపరిచే చెక్కపెట్టెలో ఎంతో కొంత ధనాన్ని ఉంచాలని. కొంతకాలమునకు వారిలో ఒకరు మృతినొందగా, మిగిలిన ముగ్గురు స్నేహితులు అతనిని ఉంచిన పేటిక వద్దకు తుదివందనాలు అర్పించడానికి విడివిడిగా వెళ్ళారు.

**మొదటివాడు:** పేటికవద్ద 50 డాలర్లను ఉంచి, కొంచెముసేపు నిశ్శబ్దమును పాటించి, వెడలిపోయెను.

**రెండవవాడు:** మొదటివాడు అక్కడ ఉంచిన ధనాన్ని చూసి, ఆ ధనమును తీసికొని, 100 డాలర్లకు బేరర్ చెక్‌ను వ్రాసి వదలిపెట్టెను. (ఆ చెక్‌ను ఎవరూ వాడరుకదా అని మనసులో ఆలోచించెను.)

**మూడవవాడు:** పేటికవద్ద రెండవవాడు ఉంచిన బేరర్ చెక్‌ను తీసికొని, చనిపోయిన వ్యక్తికి మాత్రమే చెందునట్లు 200 డాలర్లకు అకౌంట్ పేయీ చెక్‌ను వ్రాసి వదలిపెట్టెను.

***ఔరా! ఎంత తెలివి!***

### క్రికెట్

**చేతన్:** వివేక్! నీకిది తెలుసా?

**వివేక్:** ఏమిటి?

**చేతన్:** స్పెయిన్ జాతీయఆట బుల్‌ఫైటింగ్. ఇంగ్లండ్ జాతీయ ఆట క్రికెట్. నీకు ఏది ఇష్టం?

**వివేక్:** నేను ఇంగ్లండ్ ఆటనే ఇష్టపడతాను. నాకు తెలిసి క్రికెట్స్‌ని ఎదిరించడం తేలిక. (కీచురాయిని ఆంగ్లంలో క్రికెట్ అంటారు).

**చేతన్:** ?!$#☹

## శక్తి

**అజయ్:** నీకు తెలుసా! నేను ఒట్టి చేతులతో బార్‌ని వంచగలను.

**విజయ్:** అలాగా! అయితే నీవు చాలా శక్తివంతుడవన్నమాట. నీ శక్తి రహస్యం ఏమిటి?

**అజయ్:** చాక్‌లేట్! నేను ఈ బార్‌ని ఎలా వంచుతానో చూడు.

**విజయ్:** అయితే నీవన్నది చాక్‌లేట్ బార్ గురించా? ☹

## అపెండిక్స్

**డాక్టర్:** ఇక ఏమాత్రమూ ఆలస్యము చేయడం మంచిదికాదు. రేపే నీ అపెండిక్స్ తీసివేస్తాను.

**పేషెంట్:** అలాగే డాక్టర్! మీరు త్వరగా అపెండిక్స్ ప్రింట్ చేస్తే, పుస్తకము ముద్రణా త్వరలో పూర్తి అయిపోతుంది.

(అపెండిక్స్ అనగా శరీరములోని ఒక భాగము మరియు పుస్తకములో ఉపాంగము లేదా అనుబంధము)

**డాక్టర్:** ☹

## కారణం

**తల్లి** : నీ కాలు ఎలా విరగగొట్టుకున్నావురా?

**కొడుకు:** అక్కడ ఒక గొయ్యి ఉంది కనబడిందా?

**తల్లి** : అవును, కనబడింది.

**కొడుకు:** నాకు కనబడలేదు.

**తల్లి** : ☹

## వాట్ ఈజ్ 'వాట్'

క్లాసులో టీచరు ఇంగ్లీషు గ్రామరు చెబుతున్నారు.

**టీచర్** : "వాట్ ఈజ్ ఇట్?" అనే వాక్యములో వాట్ ఈజ్ 'వాట్'?

(ఇంటరాగేటివ్ అనే సమాధానమును అపేక్షిస్తూ)

**స్టూడెంట్:** యూ ఆర్ రైట్. వాట్ ఈజ్ వాట్. వాట్ కెనాట్ బి విచ్.

**టీచర్** : ☹

## వయస్సు

**పేషెంట్:** డాక్టర్, నా ఎడమ కాలు చాలా నొప్పిగా ఉంది. కీళ్ళు చాలా నొప్పిగా ఉన్నాయి.

**డాక్టర్:** (పరీక్షించిన తరువాత) ఈ విషయములో మనము చెయ్యగలిగినదేమీలేదు. వయస్సుమీద పడడం వలన వచ్చిన నొప్పి అది.

**పేషెంట్:** నా కుడికాలి వయస్సు కూడా ఎడమకాలి వయస్సుతో సమానము. అయినా నా కుడికాలు చక్కగా ఉంది.

**డాక్టర్:** ☹

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*